క్లుప్తంగా

మండలాధ్యక్ష పదవికి నామినేషన్లు దాఖలు



నామినేషన్లు దాఖలు చేస్తున్న నాయకులు

కథలాపూర్: బీజేపీ మండల అధ్యక్ష పదవి ఎన్నికకు పార్టీ ప్రతినిధులు గురువారం నామినేషన్లు స్వీకరించారు. నాయకులు మల్యాల మారుతి, తెడ్డు మహేశ్, జిల్లా సత్యం, పాలెపు నరేశ్, మామిడిపెల్లి ప్రవీణ్, నరెడ్ల రవీందర్ రెడ్డి, లింగంయాదవ్, దాసరి జలంధర్ నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎన్నికల అధికారి ఎస్ఎన్‌రెడ్డి తెలిపారు. కంటె సత్యనారాయణ, వెంకటేశ్వర్‌రావు, బద్రి సత్యం, కాసోజి ప్రతాప్, జీవన్‌రెడ్డి, సునీల్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన కార్యవర్గ సభ్యులు



ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాయకులు

జగిత్యాలరూరల్: లక్ష్మీపూర్ గ్రామం ఆదర్శ బడుగు, బలహీనవర్గాల అభివృద్ధి సంఘం ఎన్నికల్లో ఇటీవల గెలుపొందిన కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. మాజీ సర్పంచ్ చెరుకు జాన్, సంఘం అధ్యక్షుడు గర్వందుల గంగన్న, ఉపాధ్యక్షుడు గుండారపు రాజేశ్, ప్రధాన కార్యదర్శి ఆకుల గంగాధర్, కోశాధికారి బండారి స్వామి, సంయుక్త కార్యదర్శి గిద్దె రాజనర్సు, నాయకులు సత్తిరెడ్డి, రాజిరెడ్డి, వంశీబాబు పాల్గొన్నారు.

రేపు లూయిస్ బ్రెయిలీ వేడుకలు

జగిత్యాల: లూయిస్ బ్రెయిలీ జయంతి సందర్భంగా పట్టణంలోని టీచర్స్ భవనంలో ఈనెల 4న ఉదయం 11 గంటలకు వేడుకలు నిర్వహించనున్నట్లు జిల్లా సంక్షేమ శాఖ అధికారి నరేశ్ తెలిపారు. గుర్తింపు పొందిన అంధులకు విశిష్ట సేవలందించిన వారిని సన్మానిస్తామని, ఆసక్తి గల వారందరూ సకాలంలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ప్రభుత్వ పాఠశాలకు చేయూత



కుర్చీలు అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

రాయికల్: భూపతిపూర్ ఉన్నత పాఠశాలలో 2003–04లో పదోతరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు రూ.10వేలతో 13 కుర్చీలతోపాటు సుమారు రూ.15వేలతో రేకుల షెడ్డు నిర్మాణానికి చేయూతనందించారు. ప్రధానోపాధ్యాయురాలు వెంకటరమణి, తాజా మాజీ చైర్మన్ జక్కుల రాజేంద్రప్రసాద్, పూర్వ విద్యార్థులు గోపాలకృష్ణ, గంగాధర్, సంతోష్, తిరుపతి, సతీశ్, ఉపాధ్యాయులు బొల్లె చిన్నయ్య, సిరిపురం మహేశ్, సంజయ్, వేణు, రాజ్‌గోపాల్, సురేశ్ పాల్గొన్నారు.



పాఠశాలలో వాటర్ ప్యూరీఫైర్

మెట్‌పల్లిరూరల్: వెల్లుల ప్రభుత్వ పాఠశాల 2002–03 బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు పాఠశాలకు వాటర్ ప్యూరీఫైర్ వితరణ చేశారు. గురువారం ప్రారంభించారు.

ఆర్థిక సాయం



మల్లాపూర్: మండల కేంద్రంలో గల్ఫ్ బాధిత కుటుంబానికి గురువారం విశ్వబ్రాహ్మణ సంఘం–2 అండగా నిలిచింది. బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థిక సాయం అందజేసింది. సభ్యులు మాట్లాడుతూ.. గత నెలలో దుబాయిలో జరిగిన బస్సు ప్రమాదంలో మల్లాపూర్‌కి చెందిన మానాల అశోక్(46) మృతిచెందడం బాధాకరమన్నారు. పిప్పోజి శ్రీనివాస్, పోలాస రాజయ్యచారి, కొండల్, తుక్కారాం, నాగయ్య, మానాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల డిమాండ్లు నెరవేర్చాలి

ధర్మపురి: సర్వశిక్ష అభియాన్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని తపస్ రాష్ట్ర కార్యదర్శి రొట్టె శ్రీనివాస్ కోరారు. ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌ను ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందించారు. సమ్మెతో ఉపాధ్యాయులను డిప్యూటేషన్‌పై కేజీబీవీలకు పంపించారని పేర్కొన్నారు. దీంతో ప్రభుత్వ పాఠశాలల్లో చదువులు సక్రమంగా నడిచేలా చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా ఉపాధ్యక్షుడు కాశెట్టి రమేశ్, మండల అధ్యక్షులు కాశెట్టి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కనపర్తి సంతోష్‌కుమార్ తదితరులున్నారు.



మణికంఠుడికి మహాభిషేకం

గొల్లపల్లి: మండల కేంద్రంలోని కచ్చు కొమురయ్య గురుస్వామి స్వగృహంలో నిర్వహించిన అయ్యప్ప పడిపూజ గురువారం వైభవంగా జరిగింది. గురుస్వాములు బ్రహ్మశ్రీ కట్ట సత్యనారాయణ, గండె వేణు, గండం పరంధాములు, అల్లాడి వెంకన్న, గురుస్వాముల పర్యవేక్షణలో గణపతి, గౌరీదేవి, షణ్ముక, అయ్యప్పస్వామికి పూజలు చేశారు. పూలు, పండ్లు, పంచామృతాభిషేకం, కుంకుమార్చన పూజలు చేశారు.



శబరిమలకు ఆర్టీసీ బస్సు

కోరుట్ల: కోరుట్ల ఆర్టీసీ డిపో నుంచి కేరళలోని శబరిమల యాత్రకు బస్సు సౌకర్యాన్ని కల్పించారు. పట్టణానికి చెందిన కంఠేశ్వర సేవాసమితి అయ్యప్ప స్వాములు ఈ యాత్ర కోసం గురువారం ఆర్టీసీ కార్యాలయంలో బస్సును బుకింగ్ చేసుకున్నారు. డిపో మేనేజర్ మనోహర్ మాట్లాడుతూ.. ఆర్టీసీలో ప్రయాణం సురక్షితం, సుఖవంతంగా ఉంటుందన్నారు. వెంకటేశ్వర్‌రావు, శంకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



క్రమశిక్షణతో పని చేస్తే గుర్తింపు

జగిత్యాలక్రైం: క్రమశిక్షణతో పని చేస్తే మంచి గుర్తింపు వస్తుందని ఇంటలిజెన్స్ జోనల్ ఇన్‌స్పెక్టర్ రాజేందర్ అన్నారు. ఇటీవల తెలంగాణ రాష్ట్ర హోం శాఖ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అందజేసిన ఉత్తమ సేవా పతకానికి ఎంపికైన ఇంటలిజెన్స్ హెడ్ కానిస్టేబుల్ వావిలాల గంగాధర్‌ను జిల్లా ఇంటలిజెన్స్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఇంటలిజెన్స్ ఎస్సై వెంకయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

పోలీస్ అధికారుల సేవలు స్ఫూర్తిదాయకం



అంతయ్యను సన్మానిస్తున్న ఎస్పీ అశోక్‌కుమార్

జగిత్యాలక్రైం: విరమణ పొందిన పోలీస్ అధికారుల సేవలు స్ఫూర్తివంతమని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. గురువారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో విరమణ పొందుతున్న హోంగార్డు అంతయ్యను శాలువా, పులమాలలతో ఘనంగా సన్మానించి జ్ఞాపిక అందజేశారు. అడిషనల్ ఏఆర్ ఎస్పీ భీమ్‌రావు, ఆర్‌ఐలు రామకృష్ణ, ప్రేమ్‌కుమార్, వేణు పాల్గొన్నారు.

సన్మానం

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌లో హోంగార్డుగా పని చేసిన అనంతయ్య విరమణ పొందగా... గురువారం మెట్‌పల్లి డీఎస్పీ రాములు సన్మానించారు. సీఐ నీరంజన్‌రెడ్డి, ఎస్సై అనిల్, సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లాలో 8 మంది కానిస్టేబుళ్లు బదిలీ

జగిత్యాలక్రైం: జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్‌లలో పని చేస్తున్న 8 మంది కానిస్టేబుళ్లను బదిలీ చేస్తూ ఎస్పీ అశోక్‌కుమార్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఎండీ జుబేర్ జగిత్యాల టౌన్ నుంచి మేడిపల్లి, ధనుంజయ్ వెల్కటూర్ నుంచి మెట్‌పల్లి, వెంకటరమణరావు సారంగాపూర్ నుంచి కోరుట్ల, సుదర్శన్ గొల్లపల్లి నుంచి మెట్‌పల్లి, రాజేశ్ బుగ్గారం నుంచి మల్లాపూర్, అభిలాష్ గొల్లపల్లి నుంచి జగిత్యాల ట్రాఫిక్, ఎండీ.అలీం కోరుట్ల నుంచి జగిత్యాల టౌన్, మహేందర్ వెల్గటూరు నుంచి జగిత్యాల టౌన్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయ్యారు.

రికార్డులు సక్రమంగా నిర్వహించాలి



తక్కళ్లపెల్లిలో రికార్డులు పరిశీలిస్తున్న ఏవో

కథలాపూర్: ఫర్టిలైజర్ షాపుల్లో రికార్డులు సక్రమంగా నిర్వహించాలని మండల వ్యవసాయ అధికారి యోగిత సూచించారు. గురువారం తక్కళ్లపెల్లి, అంబారిపేట గ్రామాల్లో ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేశారు. తక్కళ్లపెల్లిలోని ఓ దుకాణంలో రికార్డులు సరిగా లేకపోవడంతో నిర్వాహకుడిని హెచ్చరించారు. ధరల పట్టికలను అందుబాటులో ఉంచాలన్నారు.

ప్రాథమిక సహకార సంఘం ఏర్పాటు చేయాలి



అడిషనల్ కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

మెట్‌పల్లిరూరల్: జగ్గాసాగర్‌లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఏర్పాటు చేయాలని అడిషనల్ కలెక్టర్ లత, డీసీవో మనోజ్‌లకు పలువురు గురువారం వినతిపత్రం అందజేశారు. మెట్లచిట్టాపూర్ సహకార సంఘం పరిధిలోని కొండ్రికర్ల, కోనరావుపేట, రామలచ్చక్కపేట, ఆత్మనగర్, ఆత్మకూర్ గ్రామాలతో కలిసి సంఘం ఏర్పాటు చేయాలని కోరారు. రాజ్‌పాల్‌రెడ్డి, గంగాధర్, శ్రీనివాస్, గంగారెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మల్యాల: ముత్యంపేట గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఏర్పాటు చేయాలని ముత్యంపేట రైతులు జిల్లా సహకార అధికారికి వినతిపత్రం సమర్పించారు. ముత్యంపేట గ్రామంలో సహకార సంఘం ఏర్పాటు చేసేందుకు అన్ని అర్హతలున్నాయని పేర్కొన్నారు. బద్దం తిరుపతిరెడ్డి, బుజ్జమ్మ, సంత ప్రకాశ్‌రెడ్డి, వై.అనంతరెడ్డి, మహిపాల్‌రెడ్డి, బద్దం ఆదిరెడ్డి, మల్లారెడ్డి, స్వామిరెడ్డి, ఎస్‌జేరెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంఈవో దామోదర్‌రెడ్డి తదితరులు

మల్లాపూర్: ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయ సంఘాలు కృషి చేయాలని ఎంఈవో దామోదర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ ఎదుట పీఆర్‌టీయూ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు ఎనగందుల శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఎస్ఎస్‌ఏలో పని చేస్తున్న కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ సిబ్బందిని రెగ్యులర్ చేయాలని కోరారు. దేశరాజు రాజేశ్, ఆకుల శ్రీనివాస్, లక్కడి శ్రీనివాస్, కుంచాల శ్రీనివాస్‌రెడ్డి, నర్సింగరావు, నలిన్, ప్రగతి, గోవర్ధన్, శివప్రసాద్, హరీశ్, రాజేందర్, పరమేశ్, నర్సయ్య, రాజమల్లేశ్, గంగాధరి రవి, గంగాధర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గమ్యం చేరేవరకు శ్రమించాలి

మల్లాపూర్: విద్యార్థులు గమ్యం చేరేవరకు శ్రమించాలని మండల విద్యాధికారి కేతిరి దామోదర్‌రెడ్డి అన్నారు. గురువారం మొగిలిపేట ప్రాథమిక పాఠశాలలో స్టూడెంట్ క్యాలెండర్‌ను వీడీసీ చైర్మన్ ఎండీ మహబూబ్‌ఖాన్ ఉపాధ్యాయులతో కలిసి ఆవిష్కరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వేముల శ్రీనివాస్, దేవాలయ కమిటీ చైర్మన్ నరేశ్, ఉపాధ్యాయులు కృష్ణవేణి, బబ్బూరి రాజేందర్, సుమిత్రాదేవి, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న అధికారులు, నాయకులు

రాయికల్: భూపతిపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను గురువారం తహసీల్దార్ ఖయ్యూం ఆవిష్కరించారు. సింగిల్‌విండో చైర్మన్ ఏనుగు ముత్యంరెడ్డి, ఉపాధ్యక్షుడు నాగుల మల్లయ్య, డైరెక్టర్లు కొమ్ము గంగరాజం, నేతుల లక్ష్మీనారాయణ, నిమ్మల భారతి, శేఖర్‌రెడ్డి, మల్యాల జలపతిరెడ్డి, కోసరి మహేశ్, గంగరాజు, సెక్రటరీ ఎల్లాల చంద్రశేఖర్, ఆర్‌ఐ పద్మయ్య పాల్గొన్నారు.

పాఠశాలలు తనిఖీ



ఇబ్రహీంపట్నం: గోదూర్, వేములకుర్తి కేజీబీవీలను విద్యాశాఖ జిల్లా కోఆర్డినేటర్ సత్యనారాయణ గురువారం తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనం ఎలా తయారు చేస్తున్నారని విద్యార్థులనడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఎంఈవో బండారి మధు ఉన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

మేడిపల్లి: జిల్లాస్థాయిలో 400 మీటర్ల అథ్లెటిక్ విభాగంలో అత్యంత ప్రతిభ కనబరిచి త్వరలో హన్మకొండలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన భీమారం మండల కేంద్రంలోని హైస్కూల్‌కు చెందిన బండపెల్లి అభిషేక్‌ను పలువురు ప్రజాప్రతినిధులు గురువారం అభినందించారు. ప్రధానోపాధ్యాయుడు జవ్వాజి అశోక్, వ్యాయామ ఉపాధ్యాయుడు పెసరి తిరుమలేశ్, తాజా మాజీ సర్పంచ్ చెక్కపెల్లి అరుణ–రఘు, పల్లి అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

నియామకం

కాంగ్రెస్ మండల అధికార ప్రతినిధిగా రాజేశం



మల్లాపూర్: కాంగ్రెస్ మండల అధికార ప్రతినిధిగా గంధం రాజేశం(మొగిలిపేట)ను నియామకం చేస్తూ మండల అధ్యక్షుడు కొమ్ముల చిన్నారెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. రాజేశం మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం, పార్టీ కార్యక్రమాలను ప్రజల వద్దకు చేర్చేలా కృషి చేయడంతో పాటు అవగాహన కల్పిస్తానని తెలిపారు. పీసీసీ డెలిగేట్ సభ్యుడు కల్వకుంట్ల సుజిత్ రావు, కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ వాకిటి సత్యంరెడ్డి, కాంగ్రెస్ ఫిషర్మెన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ, కొమ్ముల చిన్నారెడ్డి, జిల్లా, మండల నాయకులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

గుడేటి రెడ్డి సంఘం అధ్యక్షుడిగా తిరుపతిరెడ్డి



తిరుపతిరెడ్డిని అభినందిస్తున్న సభ్యులు

గొల్లపల్లి: శ్రీరాములపల్లి గుడేటి రెడ్డి సంఘం అధ్యక్షుడిగా గుండేటి తిరుపతిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రెడ్డి సంఘం కార్యవర్గం సమావేశంలో సంఘం సభ్యులు తిరుపతిరెడ్డిని ఎన్నుకున్నారు. పలువురు అభినందనలు తెలిపారు.

నియామకం



వెంకటరమణ



గంగాధర్

పెగడపల్లి: తెలంగాణ చేనేత ఐక్య వేదిక మండల అధ్యక్షుడిగా బతికపల్లికి చెందిన ఎలగొండ వెంకటరమణ నియామకమయ్యారు. ఐక్య వేదిక యువజన విభాగం మండల అధ్యక్షుడిగా నందగిరి గ్రామానికి చెందిన పన్నాటి గంగాధర్‌ను నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు సిరిసిల్ల సురేశ్ గురువారం ఉత్తర్వులు జారీ చేసినట్లు ఐక్య వేదిక క్రమశిక్షణ రాష్ట్ర అధ్యక్షుడు గాజుల గంగమల్లేశం తెలిపారు.

అంబేడ్కర్ సంఘం అధ్యక్షుడిగా దిలీప్

రాయికల్: భూపతిపూర్ అంబేడ్కర్ మాల సంఘం అధ్యక్షుడిగా కొమ్ము దిలీప్‌కుమార్, ఉపాధ్యక్షుడిగా మగ్గిడి గంగరాజం, కోశాధికారి కేజీ రామ్, సభ్యులుగా కాయితి నారాయణ, కొమ్ము ప్రసాద్, ముక్కెర నర్సయ్య, అంజయ్య, రాజం, మురళి ఎన్నికయ్యారు.

కలెక్టర్‌ను కలిసిన చైర్‌పర్సన్



జగిత్యాల/జగిత్యాలక్రైం: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి కలెక్టర్ సత్యప్రసాద్, ఎస్పీ అశోక్‌కుమార్, అడిషనల్ కలెక్టర్లు లత, గౌతమ్‌రెడ్డిలను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

సెల్‌ఫోన్ అప్పగింత



పెగడపల్లి: వెంగళాయిపేటకు చెందిన ఆత్మకూరి చంద్ అనే వ్యక్తి సెల్‌ఫోన్ పోగొట్టుకున్నాడు. బాధితుడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన మేరకు సీఈఐఆర్ పోర్టల్‌లో వివరాలు నమోదు చేసి పోయిన సెల్‌ఫోన్‌ను గుర్తించి గురువారం అందజేసినట్లు ఎస్సై సీహెచ్ రవికిరణ్ తెలిపారు.

అంగన్‌వాడీ సేవలు సద్వినియోగం చేసుకోవాలి



మద్దులపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో రికార్డులు పరిశీలిస్తున్న ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి

పెగడపల్లి: అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మద్దులపల్లి అంగన్‌వాడీ కేంద్రాన్ని గురువారం సందర్శించారు. కేంద్రం నిర్వహణ, రికార్డులు, సరుకులను పరిశీలించారు. లబ్ధిదారులకు గుడ్లు, బాలామృతం ప్యాకెట్లు పంపిణీ చేశారు. పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ పాల్గొన్నారు.

క్రీడలతో ఉత్సాహం



పోస్టర్ ఆవిష్కరిస్తున్న రమేశ్‌పటేల్

జగిత్యాల/జగిత్యాలటౌన్: క్రీడలు యువతలో ఉత్సాహం నింపుతాయని జర్నలిస్ట్ ఫోరం జిల్లా అధ్యక్షుడు రమేశ్‌పటేల్ అన్నారు. గురువారం పటేల్ క్రికెట్ లీగ్ పోటీలకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. జనవరి 10, 11, 12ల్లో కరీంనగర్‌లోని ఎస్సారార్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వ్యవస్థాపక అధ్యక్షుడు కొత్త లక్ష్మణ్, నాయకులు లక్ష్మీనారాయణ, సురేశ్, చందర్‌కుమార్, సత్యనారాయణ, నవీన్, దశరథం, మల్లికార్జున్ పాల్గొన్నారు.



ఇబ్రహీంపట్నం: మండల కేంద్రంలోని ఇందిరాగాంధీ చౌరస్తా వద్ద వర్షకొండ నుంచి ఇబ్రహీంపట్నం వచ్చే దారిలో ఆర్అండ్‌బీ అధికారులు తప్పుడు సూచిక బోర్డును ఏర్పాటు చేయడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. బోర్డులో మెట్‌పల్లి వెళ్లే దారి ఇబ్రహీంపట్నం వైపు చూపడంతో వాహనదారులు తికమక పడుతున్నారు. బోర్డు వంగి పడిపోవడానికి సిద్ధంగా ఉంది.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
వెంకటరమణ, ఆర్అండ్‌బీ డీఈ, సెల్ నంబర్: 9440818426

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9705346639, 9440061630, 9705346643

కరెంట్ లైన్లు తొలగించాలి



వినతిపత్రం అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్, కాలనీవాసులు

రాయికల్: పట్టణంలోని చిన్నజీయర్ ట్రస్ట్ వెనకాల ఇళ్ల స్థలాలు, వ్యవసాయ భూములున్నాయని, వీటి మధ్య నుంచి కరెంట్ లైన్లు వేయడంతో ఇబ్బందులు పడుతున్నామని, పలుమార్లు ట్రాన్స్‌కో అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని గురువారం మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు ఆధ్వర్యంలో ట్రాన్స్‌కో సూపరింటెండెంట్‌కు వినతిపత్రం సమర్పించారు. కాలనీవాసులు పొన్నం శ్రీకాంత్, బత్తిని నర్సయ్య, పారిపల్లి గంగారాం, అంజయ్య, రాజన్న, లింబాద్రి పాల్గొన్నారు.

క్రైం కార్నర్..



పారిశుధ్య కార్మికుడిని ఢీకొన్న బైక్

మల్యాల: మండల కేంద్రంలో పారిశుధ్య కార్మికుడిని బైక్ ఢీకొంది. మల్యాల మేజర్ గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్న బోనాల మల్లేశం గురువారం స్థానిక బ్లాక్ చౌరస్తాలో విధులు నిర్వహించేందుకు సైకిల్‌పై వెళ్తుండగా.. ద్విచక్ర వాహనదారుడు ఢీకొన్నాడు. మల్లేశం చేతికి తీవ్ర గాయం కాగా.. మెరుగైన చికిత్స కోసం కరీంనగర్ తరలించారు.

బైక్ చోరీ

కథలాపూర్: పోతారం గ్రామానికి చెందిన బత్తుల హరీశ్ అనే వ్యక్తి బైక్‌ను దొంగలు ఎత్తుకెళ్లినట్లు గ్రామస్తులు గురువారం తెలిపారు. హరీశ్ తన బైక్‌ను రోజులాగే బుధవారం రాత్రి ఇంటి ముందు నిలిపాడు. గురువారం బైక్ కనిపించకపోవడంతో దొంగలు బైక్‌ను ఎత్తుకెళ్లినట్లు గుర్తించాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై నవీన్‌కుమార్ పేర్కొన్నారు.

మైనర్‌కు బైక్ ఇచ్చిన వ్యక్తిపై కేసు

మేడిపల్లి: మైనర్‌కు బైక్ ఇచ్చి ఒకరి చావుకి పరోక్షంగా కారణమైన బైక్ ఓనర్ గండి వంశీపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్యాంరాజ్ తెలిపారు. డిసెంబర్ 31న రాత్రి రోడ్డు పక్కన కాలినడకన వెళ్తున్న ఆకూనూరి భూమరాజంను అదే గ్రామానికి చెందిన మైనర్ బాలుడు బైక్‌తో వేగంగా వచ్చి ఢీకొన్నాడు. భూమరాజంకు తీవ్ర గాయాలపాలు కాగా.. ఆసుపత్రికి తరలిస్తుండగా మరణించాడు.

నిందితుడికి 14 రోజుల రిమాండ్

ధర్మపురి: ఎస్ఆర్ఆర్ గార్డెన్ వద్ద ఈనెల ఒకటిన వేకువజామున కారుతో ఢీకొట్టి దంపతుల మృతికి కారణమైన మంచిర్యాలకు చెందిన నూలుకొండ అన్షుమాన్‌ను అరెస్ట్ చేసినట్లు సీఐ రాంనర్సింహారెడ్డి తెలిపారు. అతడిని కోర్టులో హాజరుపరచగా.. కోర్టు 14 రోజుల రిమాండ్ విధించిందన్నారు.

పాఠశాలలో విచారణ

మెట్‌పల్లి: పట్టణంలోని మహాత్మా జ్యోతిబాపులే బాలుర గురుకుల పాఠశాలలో విద్యార్థులను కొట్టిన వ్యవహారంపై గురువారం ఇన్‌చార్జి డీసీవో సుస్మిత విచారణ జరిపారు. బుధవారం ఉదయం తొమ్మిదో తరగతికి చెందిన ఆరుగురు విద్యార్థులు వ్యాయమం చేయడానికి రాకపోవడంతో పీఈటీ ప్రశాంత్ వారిని చితకబాదాడు. దీనిని కొందరు పేరెంట్స్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లగా.. వారు విచారణకు ఆదేశించారు. డీసీవో బాధిత విద్యార్థులతోపాటు పీఈటీ, ఇతర ఉపాధ్యాయులతో మాట్లాడి వివరాలు నమోదు చేసుకున్నారు. నివేదికను ఉన్నతాధికారులకు అందించి వారి సూచన మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.